



చుట్టూ భయంకరమైన చీకటి అలముకొంది.

గాలి హోరుమనివీస్తూంది వర్షం పడకపోయినా ఎక్కడో పడ్డట్లు ఒక రకమైన మట్టి వాసన వస్తూంది. ఆకాశం దట్టంగా మేఘాన్ని కౌగలించుకుంది. అప్పుడప్పుడు తళతళా మెరుస్తూంది. ఆ పెద్ద భవంతిలో ట్యూబ్‌లైట్లు చీకటిని పార ద్రోలటానికి తమ శక్తినంతా ఉపయోగిస్తున్నాయి. అంత పెద్ద భవనంలో ఉన్నది ఇద్దరే ఇద్దరు! ఎక్కడ చూసినా నిశ్శబ్దం నాట్యం చేస్తూంది. ఆ భవనానికి ఇరువది మంది పనివాళ్ళు వూత స్తంభాల్లా నిల్చొని ప్రతి పని చేస్తుంటారు. ఆ రోజు వాళ్ళంతా ఎక్కడి వాళ్ళక్కడే మౌనంగా నిలబడి ఉన్నారు. వాళ్ళు ఏదో తెలియనిది తెలుసుకున్నట్లు భావించుకుని ఉన్నారు. ఇంతలో నిశ్శబ్దాన్ని రంపంతో తెగనరికినట్లు ఎర్రని అంబాసడర్ కారు దూసు కుని వచ్చి ఇంటి ముందు ఆగింది. డ్రైవరు కారు ఆపి, వెనక తలుపు తీసి పట్టుకుంటే దానిలో నుండి హుందాగా ఒక వ్యక్తి క్రిందికి దిగాడు. అరవయ్యవ పడిలో ఉన్నా బ్లూ కలర్ సూట్‌లో ఎంతో అందంగా ఉన్నాడు. డ్రైవరు కారుని తీసుకుని వెళ్ళి షెడ్‌లో పెట్టి తాళాలు తెచ్చి ఇచ్చాడు. మౌనంగా వాటిని అందుకుని వాకిట్లో నిల్చుని ఉన్న రామయ్యవైపు ఒక సారి చూచి లోపలికి దారి తీశాడు. లక్షలకొద్దీ ఆస్తి మూలుగుతున్నా, అందమైన భార్య ఉన్నా, ఈ దేశంలోనే కాక పాశ్చాత్య దేశాలలో కూడా గొప్ప పేరు సంపాదించుకున్నా. . . ఈ మధ్యనే జరిగిన ఒక సంఘటన వలన అతని మన సుకి శాంతి లేకుండా పోయింది. లోపల అంతా నిశ్శబ్దంగా ఉంది. అతని బూట్ల చప్పుడు తప్పిస్తే మరెక్కడా శబ్దం లేదు. సూది పడితే చప్పుడయ్యేంత నిశ్శబ్దం అలముకొని ఉంది. చుట్టూ ఒకసారి పరికించి చూసి "అమ్మగారు లేరా?" అని అక్కడున్న జేమ్సుని అడిగాడు. "అమ్మగారు లోపలి గదిలో ఉన్నారు బాబూ. . ." అంటూ వినయంగా చెప్పాడు. వెంటనే అక్కడి నుండి పై అంతస్తులోకి వెళ్ళి స్ప్రింగ్ కాట్‌పై పడుకొని ఆలోచించాడు. బయట చీకటి!. . .మనసులో చీకటి!! . . . బయట హోరుమని గాలి. . .మనసులో కూడా ఆలోచనల హోరు అంతకంతకూ పెరిగి పోతున్నది.

"ఇలా ఎందుకు జరిగింది?. . .నే నెప్పుడూ తెలిసి తెలిసి తప్పు చేయలేదే!. . ., ఇన్నాళ్ళు లేకుండా అనురాగవతి అయిన లక్ష్మి ఇప్పుడు ఈ పరిస్థితిలో నన్ను శంకించటమా! ! !. . . ఏమిటీ ఘోరం! ! !" అని అనుకున్నాడు రాజశేఖరం.

"ఒక రోజు. . ., అవును!. . .ఆ రోజే తను పై అంతస్తుపై నిలిచి ప్రకృతి సౌందర్యాని తిలకిస్తున్నాడు. స్కూటర్‌పై భాస్కర్ వచ్చి ఆగి "రాజశేఖరంగారి ఇల్లు ఇదేనా?" అంటూ రామయ్యను ప్రశ్నించాడు. భాస్కరాన్ని చూసిన రామయ్య కొంతసేపు నిశ్చేష్టుడై నిలబడి పోయాడు. ఈలోగా తను కిందికి దిగి రావటం. . .భాస్కరాన్ని లోపలికి తీసుకు రావటం. . .అదే! . . ., ఆ రోజు నుండే తనలో ఈ అశాంతి చెలరేగింది.ఎందు కిలా జరిగింది? అని తల బ్రద్దలు కొట్టుకుని ఆలోచించినా అర్థం కాలేదు."

"బాబుగారూ! భోజనం. . ." అంటూ అర్థోక్తిలో ఆపాడు.

ఒక్కసారి కళ్ళు తెరిచి భోజనం ప్లేటుతో నిలబడి ఉన్న మహమ్మద్‌ని చూసి "వద్దు మహమ్మద్. . .తీసుకువెళ్ళు. . .నన్ను కొంచెంసేపు ఇలా ప్రశాంతంగా ఉండనీ. . .వెళ్ళు!!" అంటూ వేరొకవైపు తిరిగి పడుకున్నాడు.చేసేది లేక భోజనాన్ని తిరిగి తీసుకువెళ్ళాడు మహమ్మద్. ఆలోచనలతో సతమతమవుతున్న అతనిని తెల్లవారుజామున నిద్రాదేవి తన కౌగిలిలోకి తీసుకుంది.

*   *   *

చీకట్లను తొలగించుకుని సూర్యుడు తూర్పున ఉదయించాడు. సకల ప్రాణులు బద్ధకాన్ని వదిలించుకుని తిరిగి వెలుగులో ప్రవేశించాయి. ఎప్పటిలాగే ఆ భవంతినికూడా సూర్యుడు తన వెలుగుతో నింపాడు. ఎంతటి మనఃక్లేశాన్ని పొందిన వ్యక్తి అయినా నిద్రాదేవి లాలనలో బాధని కొంత మరిచిపోతాడు. అదే జరిగింది రాజశేఖరం విషయంలో. బెడ్ కాఫీ తీసుకువస్తే తాగాడు. నిద్ర లేమి వలన కళ్ళు కొంచెం ఎర్రగా ఉన్నా, కొద్దిగా నిద్ర పట్టడం వలన కొంత ఉపశాంతి కలిగింది. లేచి స్నాన పానాదులు ముగించుకుని డ్రెస్ చేసుకుంటున్నాడు. తెల్లని బట్టలతో రాజశేఖరం అపర సూర్యునిలా వెలిగి పోతున్నాడు. అద్దంలో చూసుకుని టై కట్టుకోవటం పూర్తి చేసి కిందికి వెళ్ళడానికి మెట్లు దిగబోయాడు.

"ఆగండి."

మెట్లు దిగబోతూ తొలి మెట్టుమీదే ఆగి పోయాడు రాజశేఖరం. వెనకగా వచ్చి నిలుచున్న భార్య వైపు చూశాడు. ఏందుకన్నట్లుగా కను బొమల్ని ముడిచాడు.

"ఇప్పటి మీ ఈ ప్రయాణం ఎంతవరకో. . . తెలుసుకోవచ్చా." తీవిగా, దర్పంగా అడిగింది లక్ష్మి. జవాబివ్వకుండా రెండో మెట్టు దిగాడు.

"ఏంప్పీ. . . ఆమె వద్దకేనా?" ఆమె కంటంలో ఇన్నాళ్ళ వలె మృదుత్వం లేదు. దాని స్థానే కాఠిన్యం కూడుకుంది. ఏదో సాధించాలి అన్న దృఢ విశ్వాసం చోటు చేసుకుంది. రాజశేఖరం మౌనం వహిస్తూనే

పనాడో మెట్టు దిగాడు. ఆమె మాత్రం నిలుచున్న చోటు నుండి రవ్వంతైనా కదల లేదు.

“రిటైరై పోయిన తరువాత పెళ్ళి ఉద్యోగం దొరికిం దన్నారు. ఆ ఉద్యోగం. . . ఇదన్న మాట.” మరో మెట్టుకూడా దిగాడు రాజశేఖరం.

“అయినా, ఇన్నాళ్ళు లాగా నాతో సంసారం చేస్తూకూడా ఇలా చేయడానికి మీకు మనసెట్లా ఒప్పింది?”

“. . .” జవాబు శూన్యం.

“నాలో మీకు ఏంలోపం కనిపించింది?...ఇన్నాళ్ళు నాపై చూపించిన అనురాగం వట్టి బూటకమేనా? చదువు పెద్దగా లేదు కాని. . . మీ లాంటి . . . ‘కుసంస్కారం’ మాత్రం నాకు లేదు.”

ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క మెట్టు దిగుతున్న వాడల్లా చివరగా వేసిన ప్రశ్నకు ఒక్కసారి వెనుదిరిగి చురుగ్గా ఆమె కళ్ళలోకి చూశాడు.

“ఎన్ని ప్రశ్నలు వేస్తున్నా జవాబివ్వక వెళ్ళిపోతారేం?” అసహనంగా అడిగింది.


“. . .”

“నేను మాట్లాడుతుంది మీ తోనే. . .”

“ఆ సంగతి తెలుసు.”


దీని తెలుపుచేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి :

# సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు




ప్రతిసారీ క్రమం తప్పకుండా సూపర్ రిన్ వాడి మీ బట్టలు మరింత తెల్లగా ఎలా అవుతాయో చూడండి. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే ఎంతో తెల్లగా ఉతుకుతుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో ఉంది ఉత్తమమైన తెలుపుచేసే శక్తి. దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి.




## మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే మరింత తెలుపు చేసే శక్తి

హిందూస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పాదన.

లింటాస్—RIN. 38-203 TL (RP)

"అయితే నే అడిగిన దానికి జవాబివ్వకుండా మౌనం వహిస్తారేం?"

అప్పటికి చివరి మెట్టు వద్దకి చేరిన వాడు ఒక్కసారి వెనక్కి తిరిగి, "ఏం మాట్లాడమంటావు? నే నేం మాట్లాడినా నీకు కోపం. చేయని నేరాన్ని జీసస్ క్రీస్తు పై మోపి అతన్ని శిలువవేశారు. జనసం శిలువవేసే టప్పుడన్నా నేనేమీ నేరం చేయలేదని చెప్పలేదు. పైగా తనకి శిలువవేసే శత్రువునే రక్షించమని ఆ భగవంతుణ్ణి మౌనంగా ప్రార్థించాడు. / ఇప్పుడు కదిలి క్రిందికి రావటం అనే వంతైంది(.. .. పద్మావతితో వివాహమైన తరువాత లక్ష్మీదేవి వచ్చి పద్మావతి, శ్రీనివాసులతో దెబ్బలాడినప్పుడు మౌనం వహించి శిలా ప్రతిమై పోయాడు. .", ఇంకా ఏదో చెప్పబోయేంతలో.

"ఛతే. .., .. మీరు. . , మీరు కూడా. అంతే నన్ను మాట!" అంటూ గిరుక్కున వెనక్కి తిరిగి గదిలోకి వెళ్ళి తలుపు వేసుకొని మంచం మీద వాలిపోయింది. ఒక్కసారి తనన్న మాటలో పొరపాటుని అర్థం చేసుకున్నాడు. గబ గబా మేడెక్కి "అది కాదు లక్ష్మీ. . నేను చెప్పేదేదో పూర్తిగా చెప్పనీ. . నే చెప్పకుండానే ఏవేవో వూహించు కొంటావు. నామాట విను లక్ష్మీ!. . ఒకసారి తలుపు తియ్యి. . నే చెప్పేదేదో పూర్తిగా చెప్పనీ. ."

"బాబుగారూ!"

"ఏం కనకయ్యా!"

"తమరికోసం ఎవరో వచ్చారు."

మరింక లాభంలేదని మేడదిగి క్రిందికి వస్తూన్నా... "సీతమ్మా! అమ్మగారికేం కావాలో చూడు. మళ్ళీ వచ్చి వింపాదిగా అన్ని విషయాలు మాట్లాడతానని చెప్పు" అంటూ వెళ్ళిపోతున్న రాజశేఖరాన్ని చూసి సీతమ్మా, కనకయ్యలు ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

"ఏం జరిగింది కనకయ్యా!" అంటూ సీతమ్మ ప్రశ్నించింది.

"ఏదోలే! పెద్దాళ్ళ గొడవలు మన కెందుకు? నీ పని నువ్వు చూస్కో ... నా పని నేను చేస్తాను" అని కనకయ్య వెళ్ళిపోతుంటే సీతమ్మ మూతి మూడు వంకరలు తిప్పుతూ "ఎళ్ళెళ్ళవే వచ్చినోడా! ఈ మగాళ్ళు అంత ... ఏమీ తెలియనట్లు నటిస్తూ, ఇవతలోళ్ళ గొంతు కోస్తారు. ఈడూ వో పెద్ద మొగాడు ... ఆయగోర్ని వెనకేసు కొస్తుండు. ఉ ... ఉ" అంటూ మెడ్డి త్రిప్పుకొని లోపలి కెళ్ళి పోయింది.

● ● ●

మూడు సీలింగ్ ఫానులు ఆ పెద్ద హాలులో శబ్దం చేయకుండా మౌనంగా తిరుగుతున్నాయి. దంతపు బొమ్మలు, చందనపు బొమ్మలతో గోడలన్నీ చక్కగా అలంకరింపబడి ఉన్నాయి. ఖరీదైన సోఫా సెట్లతో సహా? పురాతనమైన, అందమైన కుర్చీలు కూడా రెండు ప్రక్కలా బారులు తీర్చి ఉన్నాయి. చామంతులు విరబూచాయా అన్నట్లు ఫ్లవర్ వాజులో పూలు కొన్ని ఆ మధ్యలో అమర్చబడి ఉన్నాయి. కిటికీలకి, ద్వారాలకి చక్కని డిజైన్లతో నిండిన కర్టెన్లు వ్రేలాడుతున్నాయి. గచ్చు కనబడకుండా

# ఒక ద్రాక్ష-ఒక ఉత్ప్రేక్ష

## గుంటూరు శేషేంద్ర శర్మ

పాపాలనుకుని చాల మజాలకు మీరు దూరమౌతునా రు
నరకంలో ఉన్నన్ని మజాలు స్వర్గంలో కూడా లేవు
స్వర్గ నరక పేజీలను బాగా తిరగేసిన ఋషి ఓ శేషేన్!
గర్వంతో నీ నగ్న ఋషిత్వం కొలుచుట ఎంతటి మూఢత్వం
నీ వొక గర్వంలేని మహర్షి వి—దేవుడు లేని భక్తుడివి
ఎన్ని గుక్క తేగంటలు కాదని ఏకగ్రీవంగా అననీ—

నీవు గనక కన్ను మూస్తే, నాకు తెలుసు భూమి మీద
కన్నీటి ప్రళయాలు ఎన్నెన్నో కురుస్తాయి
లక్నోలో ఢిల్లీలో రాజాస్థాను ఎడారుల్లో
మేఘాలు దారులు తప్పి మెరుస్తూ అరుస్తాయి

నమ్రూట్టులు సీజర్లూ ఫారోలూ పాదుషాలు
విలాస వన సీమల్లో విహరించిన రోజులు నీ
ఇంద్రజాల మహిమచేత వచ్చినట్టులే వచ్చి
పుస్తకాల పుటల్లోకి పారిపోయి దాక్కుంటాయ్

హాల గాథా సప్తశతిలో పరిమళించిన మృదులవల్లీ
కావ్యల ప్రణయాల మధురిమ—అలెగ్జాండ దండయాత్రలు
అరబ్బీ సైన్యాల గిట్టలు ఎగరగొట్టిన పురాధూళులు
మొగల్ తోటల్లో చరించే సిగల్లో రోజా హసించే
వృత్న మాంసల శరీరాలు ఎన్నో అన్నీ నీ శరీరం
మీదపడి రోదించు నెంతో ........

నాకు తెలుసు నీకు మృత్యువంటే ఒక సీసాడు మధువు తాగి హాయిగా కళ్ళు మూసుకోవడం. మరునాడు కలలనే రంగుల గొడవల్లేని శాశ్వత శూన్యమయిన ఒక హృదయంలోకి మేల్కొనడం అని—ఓ శేషేన్

నీకు కవిత అంటే ఒక ద్రాక్ష— ఒక ఉత్ప్రేక్ష కలిపి తాపీగా లేని గుండెల్ని కాపీ కొట్టడం అని

చక్కటి భోజనం తిని ఫ్రెంచి లిక్కరుతో గొంతు కడుక్కుని ఒక కోమల హస్తం మీద వాలి రాత్రి ముదురు ఘడియల్లోకి ప్రవేశించడమే నీకు ప్రేమేంద్రజాలం అనీ తెలుసు........

నిద్రను కిటికీలో నుంచి అవతల పారబొయ్యడానికి ఉపయోగించే పట్నం నీకు హైద్రాబాదు అనీ

చిలకల్ని స్వప్న శాఖల్లోకి పిలవడానికి ఉపయోగించే పట్నం నీకు ఆగ్రా అనీ—

అందుకే పోతున్నావు ఆగ్రాకు
ఒక పేజుర్ అయి...... ..

★


నేంతా తివాసీలతో కప్పబడి ఉంది. ఎక్కడుండ వలసిన సామాను అక్కడే ఎంతో చక్కగా అమర్చబడి ఉండడం వలన అందంగా ఉంది. చూసేవారికి కూడా అహ్లాదాన్నిస్తుంది. ఇంటియొక్క అందాన్ని, ప్రతి వస్తువులో ఉండే అందాన్ని నిశితంగా చూస్తూ కూర్చున్న వ్యక్తి "హలో ప్రభాకర్!" అన్న రాజ శేఖరం పిలుపుకి వాస్తవంలోకి వచ్చాడు.

"గుడ్‌మార్నింగ్ రాజశేఖరం గారూ!" అంటూ లేచి నిల్చున్నాడు ప్రభాకర్.

"గుడ్ మార్నింగ్" అని ప్రతిగా పలికి కూర్చుంటూ అతనిని కూడా కూర్చోమని చేయి మీదికెత్తి క్రిందికి దించాడు.

"మీ ఇల్లు చాలా అందంగా ఉంది. ముఖ్యంగా ఆ రాధాకృష్ణుల విగ్రహం, లక్ష్మీ నారాయణుల బొమ్మ ఎంతో బాగుంది. ఇక్కడుంటే ఏదో స్వర్గ లోకంలో విహరిస్తున్నట్లు అన్పించింది. ఏదో సామెత చెప్పినట్లు ఇంటిని చూస్తే చాలు ఇంటిలో నున్న మనుష్యుల్ని మరి చూడ నక్కరలేదు."

మనసు చికాకుగా ఉన్న రాజశేఖరానికి ఈ పొగడ్తలు అతిశయోక్తుల్లా అన్పించి మహా చిరాకని పించింది. అవే ... అంతకు ముందైతే తానెంతగానో



సంతోషించేవాడే!!

మాట్లాడకుండా మౌనంగా ఉన్న రాజశేఖరాన్ని చూసి "బైదిబై ... నేను మీ ఇంటి కొచ్చి అసలు విషయాన్ని మర్చి పోయాను" అని ఏవో కాగితాలు అందించాడు. కొద్ది క్షణాల తర్వాత వాటిని తిరిగి అందిస్తూ "ఈ సెలిబ్రేషన్ గురించి యూనివర్సిటీ కొచ్చి మాట్లాడతాను" అన్నాడు.

"అవును గాని ... మీ రెండుకో ఎప్పటిలా సంతోషంగా లేరు. కారణం తెలుసుకోవచ్చా!"

"... ... ..."

"ఒక కష్టం వేరొకరితో చెప్పుకొంటే కొంచెం తగ్గుతుందంటారు. మీ స్నేహితుణ్ణి, శ్రేయోభిలాషిని అయిన నాతో చెప్పకూడదా! మీ కభ్యంతరం లేకపోతేనే ... లేకపోతే వద్దు.

తనకు అత్యంత ఆప్తుడు, స్నేహితుడు అయిన ప్రభాకర్‌తో చెప్తే ఏదైనా సలహా ఇవ్వగలడేమో! అని ఒక్క క్షణం ఆలోచించి ఏదో నిశ్చయానికి వచ్చినట్లు తల పంకించి, "ఆల్ రైట్ ... ఆ రూమ్‌లోకి వెళ్ళి మాట్లాడుకుందాం" అంటూ రూమ్‌లోకి దారి తీశాడు. ఇంతలో సుబ్బారావు రెండు కప్పులతో హార్లిక్స్ తీసుకు వచ్చాడు. వాటిని చెరొకటి అందుకుంటూ త్రాగటం పూర్తి చేశాక ఖాళీ కప్పులు తీసుకొని సుబ్బారావు నిష్క్రమించాడు. రాజశేఖరం చెప్పటం మొదలు పెట్టాడు... అతని మనసులో గొప్ప సంచలనం చెలరేగుతూంది. చెవుల్లో నుండి వేడి గాడ్పులు వీస్తున్నట్లనిపించింది. అలా ఎంతసేపు చెప్పాడో కాలం తెలీలేదు. ఆసక్తిగా విన్నాడు ప్రభాకరం ... "ఇదీ నా ప్రస్తుత సమస్య. దీనికి పరిష్కారం ఏమిటో తెలియటం లేదు." ( కొద్దిగా వూపిరి పీల్చాడు. )

"ఆ అమ్మాయి తల్లిదండ్రులు?. . ."

"ప్రస్తుతానికి ఇక్కడే ఉన్నారు కాని. . . తల్లి లేదట. . అంటే చనిపోయింది. తండ్రిమాత్రం ఉన్నాడు. అతడు భారతీయుడు. ఉద్యోగరీత్యా ఇంగ్లండ్‌లోనే చాలాకాలం ఉన్నాడు. కాని అతనికి పుట్టి పెరిగిన ఈ దేశం అంటే మక్కువ కావటంతో అక్కడ ఉద్యోగానికి రిజైన్ చేసి ఇక్కడకొచ్చి స్థిర పడిపోయాడు."

"నువ్వెప్పుడైనా అతన్ని చూడడం తటస్థించిందా"

"వూహూ. . .లేదు. అమ్మాయినే చూశాను. అతని తండ్రిని ఎప్పుడూ చూడలేదు."

"ఐసీ!" సాలోచనగా కొంచెం ఆలోచించి ఏదో చెప్తున్నాడు. . .టేబిల్ ఫేను చిన్న శబ్దంతో అతి వేగంగా తిరుగుతూంది.

"సరే. . అలాగే! నీవు చెప్పినట్లుగానే చేస్తాను." అంటూ లేచాడు.

నదిలో కొట్టుకు పోతున్న వారికి చిన్న కర్ర పుల్లగా దొరికినట్లు తన సమస్య పరిష్కారానికి ప్రశాంత ఆధారం దొరికినందుకు ఎంతో సంతోషించాడు.

*    *    *

రాజశేఖరం ప్రఖ్యాత సైంటిస్టు. చిన్న వయసు లోనే అతనికున్న తెలివి తేటలకి మెచ్చి అప్పటి ఇంగ్లండ్ దేశపు రాణి ఇతన్ని ఆహ్వానించింది. ఆ కారణంగా ఇంగ్లండ్ వెళ్ళిన రాజశేఖరం రెండు మూడు సంవత్సరాలు అక్కడే ఉండిపోయాడు. జీవ రసాయన, వైద్య శాస్త్ర పరిశోధనా రంగంలో పని చేస్తున్న శాస్త్రజ్ఞులతో కలిసి తానూ పని చేశాడు. స్త్రీ శరీరంలో ఉత్పత్తి అయ్యే గ్రుడ్డును పరిశోధనాలయంలో శోధన నాళికలో ఉంచి వీర్య కణాలతో ఫలదీకరింపజేయాలని వీరు ఎంతోమంది మహిళలపై పరిశోధనలు జరిపారు. వీరి ప్రయోగాల గురించి నైతిక పరంగా విమర్శలు రావటంతో వీళ్ళంతా అతి రహస్యంగా వాటిని నిర్వహించారు. ఆటు తరవాత భారత దేశానికి తరలి వచ్చి ప్రొఫెసర్‌గా పని చేశాడు. రిటైర్ అయిపోయిన తరవాత ఆ స్థానం ఇంకా ఖాళీగా ఉండడంచేత యూనివర్సిటీ పెద్దల అభిప్రాయంపై తాత్కాలికంగా ఆ పదవిని స్వీకరించి చేపట్టాడు.

*    *    *

రాజశేఖరం ఎప్పటిలాగే యూనివర్సిటీ నుంచి తిరిగి వచ్చాడు. అతనికి కొంత వూరట కలిగింది ఎదురుగా వచ్చిన లక్ష్మి అతనితో మాట్లాడలేదు. భోజనం ముగించి మంచంపై వాలాడు. ఎయిర్ కండిషన్ గది కావడవలన లోపల అంతా చల్లగా ఉంది. ఆలోచిస్తూ. . ఆలోచిస్తూ గతంలోకి జారుకున్నాడు.

*    *    *

విశ్వనాథంగార్కి ఒక్కగానొక్క కూతురు లక్ష్మి. అంద చందాలలో అందరి కంటే మిన్న. కాని. . .విద్యావంతుడైన తండ్రి పోలికలు అబ్బ లేదు. సంగీతం, సాహిత్యం అంటే అభిమానం ఎక్కువ. సంగీతంలో ఎక్కువగా ప్రవేశం ఉంది. ఒకనాడు తండ్రితో సహా వచ్చిన వ్యక్తిని చూసింది. తెల్లటి బట్టల్లో హుందాగా, అందంగా ఉన్నాడు. తలనిండా నొక్కు నొక్కుల జుట్టుతో ఒకసారి చూస్తే చాలు. దృష్టి మరల్చుకోసాగదు. పదేపదే చూడాలనిపించింది కాబోలు! తదేక దీక్షతో చూస్తున్న ఆమెను కూడా చూడసాగాడా వ్యక్తి. ఎదురుగా ఉన్న కూతురితో "ఇతడు ఎమ్. రాజశేఖరం అన్నాడా...ఈ వూరికి క్రొత్తగా వచ్చాడు. ఈమె మా అమ్మాయి. . .పేరు లక్ష్మి. . .సంగీతం బాగా నేర్చుకుంది. సాహిత్యం అంటే చెవి కోసు కుంటుంది" విశ్వనాథంగారు ఒకరి కొకర్ని పరిచయం చేశాడు. ఆమె అంటే ఎందుకో అతనికి తగని అభిమానం ఏర్పడింది. సుందరమైన విగ్రహంతోపాటు, పెద్ద చదువు. . .ఉద్యోగం. . , వీటన్నింటినీ తలదన్నే మంచితనం ఉండుట వలన ఆమె హృదయంలో రాజశేఖరం చోటు చేసుకున్నాడు. అది మొదలు తరుచు వాళ్ళింటికి రాక పోకలు సాగించేవాడు. చాలాసార్లు భోజనం కూడా అక్కడే చేసేవాడు. సంగీతంలో అతనికి ప్రవేశం లేక పోయినా 'కల్యాణి' రాగం అంటే అతని కెంతో ఇష్టం. అందువలన ఎప్పుడు వచ్చిన లక్ష్మి చేత కల్యాణి రాగం ఆలపించేంతవరకూ వదిలేవాడు కాదు. అలా వారి స్నేహం గాఢ ప్రణయానికి దారి తీసింది. ఈ సంగతి తెలుసుకున్న విశ్వనాథంగారు తన కూతుర్ని ఒకసారి పిలిచారు.


## దేశమంతటా మిక్కిలి ప్రజాభిమానం పొందిన పటము

# శ్రీ జయహనుమాన్ రంగు పటము



( కాపీరైట్ రిజిస్టర్డ్ నం. ఎ. 20286/78 ) జగద్గురు శ్రీ కంచి శంకరాచార్య స్వామి వారిచే ఆశీర్వదించబడినది. సెంగలిపురం శ్రీ అనంతరామ దీక్షితర్ వారి శ్రీ జయమంగళ స్తోత్రం ఆధారముగ సుప్రసిద్ధ చిత్రకారుడు కల్కి పత్రిక యొక్క **వినూ** చే రచించబడినది.

ఈ పటాన్ని 45 రోజుల పాటు పూజ చేస్తే వివాహం, ఉద్యోగం, వ్యాపారం వగైరా కోర్కెలు ఈడేరుతవి. తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడం లలో ఉన్న ఈ పుస్తకం పటంతోపాటు ఇవ్వబడుతుంది.

వేలకొలది భక్తులు మేలు పొందారు. వారి యొక్క పులకింప జేసే దిగువ తెల్పిన ఉత్తరాలు కొన్ని శ్రీ హనుమంతస్వామి పాదసన్నిధిని ఉంచబడినవి.

"ఈ పూజ ప్రభావం వల్ల 9 సంవత్సరాల తరువాత నేను ఒక ఆడబిడ్డను కన్నాను".

కోయంబత్తూరు నుంచి ఒక స్త్రీ

"మీరు చెప్పినట్లు బ్యాంకు కౌంటరులో పోయిన డబ్బు నాకు తిరిగి వచ్చింది. మీకు చాలా ధన్యవాదాలు."

హైదరాబాద్‌నుంచి పులకాంకితయైన ఒక స్త్రీ

ఈ పూజానంతరం నా కుమార్తె వివాహం, మరియు నా సోదరుని కుమార్తె వివాహం ఒకే రోజున నిశ్చితమైనవి.

విల్లుపురంనుంచి ఒక వ్యాపారి

సైజు మరియు ధర:

13½ X 20" రు. 5—00 } పూజపుస్తకంతో
9½ X 15" రు. 3—00 }

ప్యాకింగ్ కలుపుకుని రిజిస్టర్డు పోస్టేజి రెండు కాపీల వరకు రు. 4/—లు అదనం. వి. పి. పి. లేదు.

50 కాపీలకు, ఆ పైన 20 శాతం కమీషను. కావలసిన సైజుకు పోస్టేజి కలుపుకుని డబ్బును ఎం. ఒ. లేక డ్రాఫ్టు ద్వారా దిగువ అడ్రసుకు పంపండి. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

ప్రొ. శ్రీమతి సరస్వతి వెంకట్రామన్,
వినూ ( కల్కి ) గారి భార్య,
దేవ పటముల ప్రచురణదారులు,
16, వేలాయుధ మొదలివీధి, నుంగం బాక్కం,
( వళ్ళువర్‌కొట్టం, బస్సు స్టాపు దగ్గర )
మద్రాసు—600034 ఫోన్: 89191.

"ఏం నాన్నా. . పిలిచావారట!"

"ఆ! . . నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. అలా కూర్చో వచ్చి." కొంచెం భయ కంపితురాలై "ఏ విషయమా!" అన్నట్లు తండ్రి వైపు చూసింది.

"నీవు నా మాట కాదనవనీ, నీకు చెప్పకుండా ఒక నిర్ణయం చేశాను తల్లీ. ."

"ఏమిటి నాన్నా అది?" ఆత్రతగా అడిగింది.

"అదేనమ్మా! నీ పెళ్ళి విషయం. ."

"నా పెళ్ళి విషయమా! !" శరీరం పూటా త్తగా కంపించింది. మిన్ను విరిగి మీద పడ్డట్లైంది. తాను కట్టుకున్న ఆశలన్నీ తన ముందే సర్వనాశన మౌతున్నట్లనిపించింది. ఒళ్ళంతా చెమటలు కారిపోతూంది. గుండె వేగంగా కొట్టుకుంటూంది. కళ్ళలో బేలతనంతోకూడిన భయం చోటు చేసుకుంది. ఆ బేలతనం వెనుక ఏమీ చేయలేని నిస్సహాయత తొంగి చూస్తూంది. మళ్ళీ తండ్రి పిలిచే వరకూ ఈ లోకంలోనే లేదు.

"ఎందుకమ్మా. . అంత గాభరా పడతావు?" చిరునవ్వు నవ్వుతూ అడిగాడు. భయం భయంగా తండ్రి వైపు చూసింది.

"నీకు ఇష్టంలేని పని నేనెప్పుడూ చేయనమ్మా! మీ అమ్మ పోయిన దగ్గర్నుండి తల్లీ తండ్రీ అంతా నేనే అయి పెంచి పెద్ద చేశాను. ఆమాత్రం నీ మనసుని దర్శం చేసుకోలేననుకుంటున్నావా?. . నీకేమీ భయంలేదు. భయపడక్కర్లేదు కూడా. ." కొంచెం ఊపిరి పీల్చుకొని మళ్ళీ తానే మొదలుపెట్టాడు. "నీ నచ్చిన మనిషి, నేను మెచ్చిన మనిషి ఒక నమ్మా!. ." అంటూ తలమీద చేయి వేసి బుజ్జగించాడు.

లక్ష్మి ఒక్కసారి తలెత్తి చూసింది. కళ్ళనుండి నీరు కారుతూంది. ఆ కళ్ళలో ఇంతకు ముందు వలె భయం లేదు. ఆరాధనా భావం పూర్తిగా చోటు చేసుకుంది. సంతోషంతో గుండె ఒక్క క్షణ కాలం ఆగింది." "అంటే. . . , అంటే! !.."

"ఔనమ్మా! నీవు మెచ్చిన వ్యక్తి, నేను మెచ్చిన వ్యక్తి రాజశేఖరమేనమ్మా!"

"నాన్నా! ! !" ఆ రెండక్షరాలు మాత్రం గద్గద స్వరంతో అనగలిగింది.

"అవును తల్లీ! రాజశేఖరం అన్యకులస్థుడైనా ఫరవాలేదు. తల్లినీ, తండ్రినీ దూరం చేసుకున్న దురదృష్టవంతుడు తప్పిస్తే, అతనిలో ఏ లోపం లేదు. .. తరగని ఆస్తి ఉంది, చదువు ఉంది, హోదా ఉంది. . . పది మందిలో పేరు ప్రఖ్యాతు లున్నాయి. వీటన్నింటినీ మించిన మంచి తనం ఉంది. ఇంకేం కావాలి! ! అటువంటివాడు అల్లుడిగా దొరికి నందుకు నేనెంతో సంతోషిస్తున్నా. అటువంటి సుగుణాలు కలబోసిన వ్యక్తిలో ఏం లోపం ఉందని చెప్పను?. . మరి కులం అంటావా! ఈ కులాలు, మతాలు అన్నవి మనం పెట్టుకున్నవే. ఏ కులమైనా ప్రతి మానవునిలో ఉండే రక్తం ఒక్కటే! మతమేదైనా ప్రతి మానవుడు చిత్త శాంతి కొరకు ప్రార్థించే ఆ భగవంతు డొక్కడే! ఆ మహాలందరూ దీన్ని పదేపదే చెప్తున్నా, నడుస్తున్నా ప్రవహిస్తున్న ఈ కులాలు, మతాల పట్టింపులు, ఆ మూఢ నమ్మకాలు ఇంకా మానవులలో పోలేదు. . చంద్రమండలంపై విహరిస్తున్న ఈ నాటి మానవులు, ఆనాటి మూఢ నమ్మకాల త్రాటిని పట్టుకొని వూగిసలాడుట మూర్ఖత్వం అనిపిస్తుంది." అతనిలో ఆవేశం ఉప్పొంగుతూంది. ఏ వ్యక్తి అయినా సరే కొంత స్వలాభాన్ని కాంక్షిస్తారు. అతని కోర్కె స్వార్థంతోకూడిన దైనప్పటికీ తాను ఒక మంచిపని చేస్తున్నాను కదా అన్న భావం కల్గింది. అంతవరకు వూపిరి పీల్చుకోకుండా దీర్ఘోపన్యాసం ఇచ్చినట్లు మాట్లాడుతుంటే కనురెప్ప వేయకుండా తనవైపే చూస్తున్న కూతురి వైపు దృష్టి సారించి— "ఇప్పటికైనా బోధపడిందా తల్లీ". . అన్నారు.

"మీరెంత మంచివారు నాన్నా! మీలాంటివారు దేశంలో ఉంటేనేగాని, ఈ దేశానికి పట్టిన కులాలు, మతాల చీడ వదిలి పెట్టదు. ఏ విధంగా ఈ విషయాన్ని చెప్పాలా అని సంకోచిస్తున్న నాకు, నా వూహలకి మీరే ప్రాణం పోశారు. తల్లి లేక పోయినా సరే ఆ లోటు కనబడనీయక నన్ను పెంచారు. ఏనాడు నేను చేసుకున్న పుణ్యమోగాని ఈనాడు మీవంటి ఉత్తములు నాకు తండ్రిగా లభించారు." ఆర్ద్రంగా, సంతోష పూరితంతో కూడి ఉన్నా యా మాటలు.

"ఒక్క నన్నే పొగిడేస్తున్నావు. మరి నీకు భర్త కాబోయే రాజశేఖరమో?" ఆమె ఉద్దేశం కనుక్కుందామని ప్రశ్నించారు.

"ఆయనకేం నాన్నా, మీ రన్నట్లు తల్లితండ్రి లేరు తప్పిస్తే మిగిలినవన్నీ ఉన్నాయి. కలకాలం ఎప్పుడూ ఉండబోవు. ఒకరు ముందు, వొకరు వెనుక ... అంతే! కాలకుమానుడు మీ రన్నట్లు అవి సుగుణాలు కలబోసిన వ్యక్తే కాదు, నా యెడల పూర్తి అనురాగాన్ని నింపుకున్న సహృదయులు. అతని సన్నిధానంలో ఈ జీవితం వెళ్ళబుచ్చుట నిజంగా



# మీకు గుర్తులేదా?


## పళ్లు, చిగుళ్ల ప్రపంచంలో ఒక కొత్త అద్భుతం

## ఫ్లోరైడ్‌తో ఫోర్‌హేన్స్ టూత్ పౌడర్

ఫ్లోరైడ్‌యుక్త ఫోర్‌హేన్స్ టూత్ పౌడర్ నిజంగా అద్భుతమైన టూత్ పౌడర్. ఇది ఆధునికమైనది, నురుగు నిచ్చేది, మెత్తటిది మరియు మృదువైనది. నియమానుసారం దీన్ని ఉపయోగించడం వల్ల పళ్లకు పరిశుభ్రత, చిగుళ్లకు మాలిష్ లభిస్తుంది. దాని ఫలితం గట్టి పళ్లు, ఆరోగ్యమైన చిగుళ్లు!

ఫోర్‌హేన్స్ టూత్ పౌడర్‌ను నియమానుసారం ఉపయోగిస్తే పళ్లు, చిగుళ్ల బాధలు ఉండవు. దంత వైద్యుడు సృష్టించిన ఫోర్‌హేన్స్ టూత్ పేస్ట్ ఉత్పత్తి దారులే దీనిని కూడా ఇప్పుడు తయారు చేశారు.




180 గ్రా., 90 గ్రా., 45 గ్రా. డబ్బాలలో లభిస్తుంది.

187 F 162 Tel

## స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధ సినిమా వారపత్రిక

సిల్‌హౌటీ బ్యూటీ పార్లర్, న్యూఢిల్లీకి చెందిన మిస్ జెన్నిలీ యిలా అంటున్నారు:



"ప్రతి ఒక్కరి జుట్టు వేరు వేరు తరహాకి చెంది ఉంటుంది. అందువల్ల నాకు గ్లీమ్‌పైన ఎంతో విశ్వాసం. అటువంటి ప్రత్యేకమయిన జుట్టును గూర్చి శ్రద్ధ తీసుకోవడానికే గ్లీమ్ షాంపూలు తయారుచేయబడినాయి."

G-46 B

గ్లీమ్ రెగ్యులర్
గ్లీమ్ ఎగ్
గ్లీమ్ టానిక్

ఇప్పుడు వీలైన 60 మి.లి. సైజులో కూడా



గ్లీమ్ షాంపూ
ప్రఖ్యాత హెయిర్ డ్రెస్సర్ల మెప్పు పొందినది.

Geoffrey Manners & Co. Ltd.

స్థాపితం : 1910

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్‌మార్కు కాబడిన

**A. S. బ్రాండ్ పప్పు నూనె**

**మేన్షను బ్రాండ్ నువ్వుల నూనె**

ఊరగాయలను మెత్తబడనీయదు — బూజుపట్టనీయదు
చాలాకాలము నిల్వయుంచును. — అమితమగు రుచిని కలుగజేయును
16, 4, 2 కేజీల డబ్బాలలో పేకింగు చేయబడుచున్నవి
ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్కు సీలును గమనించుకొనుడు.

డిపోలు : ★ డా. వులక్కి స్ట్రీటు, తెనాలి. ఫోన్: 150
★ 1—3—166 రాజా మొదలియార్ స్ట్రీట్, కలాసిగుడ, సికింద్రాబాద్. ఫోన్: 76160

బళ్లారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల. బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు గలరు.

Manufacturers:

**అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట.**

ఇండియాలో కెల్ల పెద్ద అగ్‌మార్క్ జింజిలీ ఆయిల్ పేకర్సు

నా అదృష్టమే! ఆయన మంచితనం గురించి మీకు నేను చెప్పగలనా?' అలా చెప్తుంటే ఆమె కళ్ళు సంతోషంతో మెరుస్తున్నాయి.

అంతవరకు ద్వారం వద్ద నిలబడి తండ్రీకూతుళ్ళ సంభాషణ వింటున్న రాజశేఖరం ... దగ్గరకు నడుస్తూ "చాల్చాలు లక్ష్మీ! నన్నట్టే పొగిడేయకు. ఒక్కసారి పెద్దవాడిగా మారిపోతాను" అంటూ చిలిపిగా కొంటెగా నవ్వాడు. అతని గురించి తను వెలిబుచ్చిన అభిప్రాయాన్ని గుర్తు తెచ్చుకొని సిగ్గుపడి వెంటనే లోపలికి వెళ్ళిపోయింది. అది చూచి విశ్వనాథంగారు సంతృప్తిగా నవ్వుకునారు.

• • •

ఆ తరవాత మాఘమాసంలో అతివైభవంగా వారి వివాహం జరిగింది. వివాహానికి బంధువు లెక్కువ మంది లేకపోయినా, శ్రేయోభిలాషులు కలసి చాలామంది హాజరయ్యారు. వివాహానికి వచ్చినవా రంతా విశ్వనాథంగార్ని ఎక్కువగా కొనియాడారు. వాళ్ళ యొక్క మాటలు అతని మనసులో పన్నీటి జల్లుని చిలికాయి.

రాజశేఖర్‌కీ, లక్ష్మికి అది తొలిరేయి. ప్రతి వ్యక్తికి జీవితంలో ఎపుడో ఒకప్పుడు ఆ సంఘటన వస్తుంది. మధురమైన ఆ అనుభూతిని జీవితాంతం గుప్తంగా తన హృదిలో దాచుకుంటాడు. ఎలా జరిగినా సరే ఆ రేయిని, ఆ మధుర భావాల్ని ప్రతీ వ్యక్తి మరిచి పోలేడు. జీవన రాగానికి తొలి మెట్టు అది. చక్కగా అలంకరించబడిన ఆ గదిలోకి లక్ష్మి ప్రవేశించింది.

ఎపుడూ తన వద్ద చనువుగా తిరిగే లక్ష్మిలా అనిపించలేదు. ఆ ముఖంలో ఏమీ తెలియని అమాయకత్వం చోటుచేసుకుంటుంది. తదేకంగా ఆమెని చూస్తున్నాడు రాజశేఖరం. చూస్తున్న కొద్దీ తనలో ఏదో పరవశత్వం పొంగి పొరలుతుంది. "ముగ్ధ మోహన సౌందర్యం" అంటే బహుశా ఇదే నేమో! అని అనుకొని ఆమెవైపు తమకంగా చూశాడు.

అతని కళ్ళలో కాంక్షను గమనించి "కళ్యాణ రాగం విన్పించినా?" అంటూ అరమోడ్పు కనులతో చూస్తూ అంది.

సమాధాన మియ్యక ఆమె వైపు చూస్తూ తన చేతో ఆమెని దగ్గరికి తీసుకొని "ఇప్పుడు కావలసింది కల్యాణ రాగాలు, ఆది తాళాలు కాదు. లక్ష్మీరాగం కావాలి" అని ఆమె సున్నితమైన వ్రేళ్ళకున్న ఉంగరాన్ని సవరిస్తూ తన వడిలోకి తీసుకున్నాడు.

"లక్ష్మీ రాగమా? అదెట్లా ఉంటుందో నాకు తెలియదే!" చిలిపిగా ప్రశ్నించింది.

"తెలియకపోతే నే చెప్తాలే ... అంటూ చెవిలో ఏదో మాట్లాడాడు. చక్కగా వీణ మీటినట్లు చిన్నగా నవ్వింది.

"నేను ఎంతో మంచివాణ్ణని కదా మీ నాన్న గారితో అంటున్నావు. నే నెంత చెడ్డవాణ్ణో ఇప్పుడు చెప్పేదా? దానికి సిగ్గుతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి.

"ఇలాంటప్పుడు ఆ చెడ్డ తనమే బాగుంటాది' అని ముఖాన్ని అతని చేతుల్లో దాచుకుంది.

"ఫూ! ఘటికురాలవే! ఏమీ తెలియని అమాయకురాలననుకున్నాను" అంటూ లైటు

తీసేశాడు.

ఆ తరవాత? ...

* * *

రోజులు గడుస్తున్నాయి. ఋతువులు క్రమంగా మారుతున్నాయి. అప్పుడే ఇంట్లోకి ప్రవేశిస్తున్న రాజశేఖరాన్ని చూసి "రావోయ్ అల్లుడూ రా ఇప్పుడే నీ గురించి అనుకుంటున్నాం. నీ ఈ విషయం వింటే ఎంత సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బవుతావోనని అప్పుడు నీ ముఖంలో వెల్లి విరిసిన ఫీలింగ్స్ చూడాలి అంటూ నేనూ, లక్ష్మి ముచ్చటించుకుంటున్నాం.

"ఏమిటి మామయ్యా అది? ప్రక్కనే ఉన్న భార్యవైపు ఏమిటన్నట్లు ప్రశ్నార్థకంగా చూశాడు

సహాధావంగా చిరునవ్వు నవ్వి ఊరుకొంది

"అర్థం చేసుకోలేవటోయ్! ఇంగ్లండ్ వెళ్ళి మరీ అక్కడ రకరకాలుగా రీసెర్చి చేసిన నీకు, నేను చెప్పాలా?

ఒకసారి భార్యవైపు పరీక్షగా చూశాడు, ఇన్నాళ్ళుగా లేని అందాలు ఆమెలో చేకూరినట్లున్నాయి ఏదో అర్థమైంది. ఒక్కసారిగ అతని ముఖంలో సంతోష రేఖ వెదిలింది కళ్ళతోనే, "నే ననుకున్నది నిజమే కదూ!" అన్నట్లుగ చూశా డామె కళ్ళలోకి మౌనంగా అవునన్నట్లు మెల్లగా తలూపింది

విశ్వనాథంగారు ఇద్దర్నీ చూసి ముసిముసిగా నవ్వుకుంటూ వెళ్ళిపోయారు. పెళ్ళినాటి రాత్రి తాను లక్ష్మి ముచ్చటించుకొన్నప్పుడు ఈ సంభాషణ, కూడా జరిగింది. అదొక్కసారి గుర్తుకొచ్చింది. . .

తనలో ఆమెను లీనం చేసుకుంటూ "స్త్రీకి సంపూర్ణ స్త్రీత్వం ఎప్పుడు కలుగుతుంది?" అని అడిగాడు.

"ఎప్పుడో చెప్పనా!" పులకించిపోతూ అన్నది

"ఊ. . .చెప్పు మరి. . ."

"తనకు మెచ్చిన పురుషునిలో పూర్తిగా ఐక్యమైనప్పుడు. . .అవునా!"

"మరి దానికి సార్థకత చేకూరేదెప్పుడో?"

ఆ ప్రశ్నకి జవాబు అంత సంతోష సమయంలో గుర్తుకు రాలేదు.

"చెప్పలేవా?"

"ఊహు. . ."

"చిన్న పాపాయిని అందించేటప్పుడు" అన్నాడు నవ్వుతూ.

ఆమెకూడా చిన్నగా నవ్వి "దానికి తోడుగా పూర్తిగా అనురాగం కూడా కావాలి"

అది విని నవ్వాడు. . .


"ఏమిటి మీలో మీరే నవ్వుకుంటున్నారు?" అని ప్రశ్నించేసరికి వాస్తవంలోకి వచ్చాడు. ఆమె వైపు చూశాడు. మొదటి రాత్రి ఎలా ఉందో. . . అంతకంటే ఎక్కువ అందాల్ని సంతరించుకుంది.

"ఏమిటలా చూస్తారు?" సిగ్గుల మొగ్గౌతూ అడిగింది.

ఆమెను దగ్గిరికి తీసుకుని "ఊ. . . మొదటి రాత్రి గుర్తుకు వస్తేను". . . అంటూ గుండెల కదుముకున్నాడు.

* * *

మేడ దిగుతూ ఒక రోజున లక్ష్మి తూలి పడింది.



మెట్ల మీది నుండి దొర్లి కిందికి పడిపోతున్న కూతుర్ని చూసి గాభరాగా "రామయ్యా. కనకయ్యా.. వేగం రండి" అని విశ్వనాథంగారు కేక లేస్తూ "అబ్బా." అంటూ గుండె పట్టుకుని కుప్పలా కూలిపోయాడు. కనకయ్యకు ఏం చేయాలో తోచ లేదు. రామయ్య మాత్రం గబగబా వెళ్ళి ఫోన్ చేసి రాజశేఖరానికి ఉన్న పరిస్థితిని క్లుప్తంగా చెప్పి వెంటనే రమ్మన్నాడు. వెనువెంటనే 'వాళ్ళ ఫామిలీ డాక్టర్‌కి కూడా ఫోను చేశాడు. ఫోనందగానే ఆఘ మేఘాల మీద వచ్చి వాలాడు రాజశేఖరం. లక్ష్మిని కారులో తీసుకు వెళ్ళి హాస్పిటల్ స్పెషల్ వార్డులో చేర్పించాడు. వార్డు నుండి డా. శ్రీదేవి రాగానే "లక్ష్మికేం ఫరవాలేదు కదా డాక్టర్" ఆతృతగా ప్రశ్నించాడు. "ఆమె ఆరోగ్యాని కేం ఫరవాలేదు. .. (క్షణ కాలం ఆగి)కాని. . . ఎబార్షన్ అయింది. బిడ్డ సంచికి గట్టి సంచికి దెబ్బ తగులుట వలన ఆమెకు మరి పిల్లలు కలిగే అవకాశం లేదు."

"డాక్టర్. .." బిగ్గరగా అరిచాడు.

"మీకు తెలియని దేముంది రాజశేఖరంగారూ. డోన్ట్ వర్రీ" . . . అని ధైర్యం చెప్పి లోపలికి వెళ్ళిపోయింది.

ఆ రోజంతా గడ్డుగా గడిచింది. విశ్వనాథంగారు ఈ వార్త విని పూర్తిగా మంచం పట్టారు. లక్ష్మి కొద్దిగా కోలుకుంటుంది. ఆమె పూర్తిగా కోలుకొనటకు గాలి మార్పవసరం అన్నారు డాక్టర్లు. కాని, విశ్వనాథంగారొక్కర్ని విడిచి పెట్టి వెళ్ళడం ఇష్టం లేక మానుకున్నాడు.

* * *

విశ్వనాథంగారు హృద్రోగంతో చనిపోయారు. ఒక్కగా నొక్క బంధువు పోయినందులకు ఆరోజంతో విలపించాడు రాజశేఖరం. లక్ష్మి సంగతి సరేసరి. దెబ్బ మీద దెబ్బ తగలగానే రాజశేఖరం తీవ్రంగా చలించి పోయాడు. అందుకే లక్ష్మిని తీసుకు వెళ్ళి తీర్థయాత్ర లన్నీ సేవించుకొచ్చాడు. కాలం మనుషుల్ని ఎప్పుడూ ఒకే విధంగా ఉంచదు కదా. ఎంతటి బాధనైనా సరే కాలమే మాన్పుతుంది. లక్ష్మికి పిల్లలు లేరన్న విషయం తప్పిస్తే మరెక్కడా లోటు లేకుండా ఆమెని అతి జాగ్రత్తగా చూసుకుంటున్నాడు. చాలా సంవత్సరాలు కాలగర్భంలో కలిసి పోయాయి.

* * *

"మీ పర్స్ పడిపోయింది సార్."

ఆ మాటలకు వెనుతిరిగి చూశాడు రాజశేఖరం. కొంత సేపు తన్ను తాను మరిచి పోయాడు. అతని వంక తదేకంగా చూశాడు. కంటి దృష్టి అనక అలా కనిపిస్తుందేమో నని కళ్ళద్దాలు సవరించుకుని మరీ చూశాడు. సందేహం లేదు. . . అచ్చూ తన పోలికే.

"ఏమిటి సార్. అలా చూస్తారు. మీ పర్సు పడిపోయింది ఇదిగోండి". పర్సుని అందుకుంటూ ఆప్యాయతతో "ఎవరు బాబూ. నువ్వు. . ." అని ప్రశ్నించాడు.

"నే నిక్కడ యూనివర్సిటీలో ఎమ్. కామ్ చదువుతున్నాను. మా నాన్నగారు ఉద్యోగ రీత్యా కొన్నాళ్ళు ఇంగ్లండ్‌లో ఉండి, ఆటు తరవాత రిజైన్ చేసి ఇక్కడ కొచ్చేశారు. ఇప్పుడు మే మిద్దరం ఇక్కడే ఉంటున్నాము". . . అంటూ క్లుప్తంగా తన వివరాల్ని తెలియజేశాడు.

"మరి మీ అమ్మగారు?"

"మా అమ్మగారు పోయి చాలా రోజులైందండీ . . ." కొంచెం విచారంగా ముఖం పెట్టాడు.

"అయ్యో. . . పాపం. . ."

". . ."

"ఒకసారి మా ఇంటికి రాకూడదా బాబూ."

ఇప్పుడు కాదండి ... ఇంకో సారి వస్తాను.

"నా కేమీ తోచక ఈ రోజు పార్క్‌కి వచ్చాను, నీవు కలిశావు. ఆ. . . ఇదిగో మా ఇంటి అడ్రస్" అంటూ విజిటింగ్ కార్డు ఇచ్చాడు.

వెళ్ళిపోతున్న ఆ అబ్బాయి వైపు చూసి. . . "ఆ. . . అన్నట్లు నీ పేరేమిటి బాబూ." వెనుతిరిగి




VISION 776 TEL

# కేమెల్ సిరా

ఆరు ఆకర్షణీయమైన రంగులలో—
బాగా ప్రవహిస్తూ, అందంగా,
చక్కగా రాసేందుకు కేమెల్ సిరా.


ఆగి విస్సుగా నవ్వి "భాస్కర్" అంది.

అతను వెళుతుంటే అలా చూస్తూ నిలబడి పోయాడు రాజశేఖరం.

• • •

ఆ రోజు హుషారుగా ఇంటికి వచ్చి పార్కులో జరిగిన దంతా పొల్లు పోకుండా లక్ష్మితో వివరంగా చెప్పాడు. చెప్తున్నప్పుడు సీతమ్మకూడా విన్నది. రాజశేఖరం వెళ్ళిపోయాక సీతమ్మ, లక్ష్మి దగ్గరకు వచ్చి . . . "ఆ అబ్బాయి తండ్రి మొదటి భార్య కొడుకేమో . . . ఇప్పుడేమో అమె చచ్చిపోతే, ఇక్కడికి తీసుకు వచ్చారని అనుకుంటున్నారు. మా రమా, ఒట్టి అమాయకురాలు. . . తెల్లని వన్నీ పాలు నల్లని వన్నీ నీళ్ళని నమ్ముతారు. లేకపోతే ఎక్కడో పుట్టిన పిల్లని పోషించ మనసు ఎలా వస్తుంది? ఇదేం విడ్డూరం. అంటూ లక్ష్మి మనస్సులో ఒక విషబీజం నాటింది. ఆ రోజునుంచి అదే పనిగా ఆలోచిస్తూ, భర్తతో మాటలు మాని కొంచెం ముభావంగా ఉంటుంది. భాస్కర్ ఒకసారి ఇంటికి వస్తే అతన్ని చూసి, మాట్లాడింది. సందేహం లేదు. ఆ అబ్బాయి వీరి అబ్బాయే. అందుకే అంత అభిమానాన్ని ఒలక బోస్తున్నారు. అబ్బాయి తల్లికూడా ఈ మధ్య చనిపోయిందట. తండ్రి మాత్రం ఉన్నాడట. . . తండ్రి పేరు 'రాజశేఖరం' అట. నాతో అబద్ధం చెబుతున్నారు. నేను అమాయకురాలినని నన్ను మోసగిస్తున్నారు. సీతమ్మ అన్నదానికీ, ఆ అబ్బాయి చెప్పిందానికీ సరిగ్గా సరి పోయింది. అంతే! . . ఆ రోజు నుంచీ పూర్తిగా రాజశేఖరంతో మాటలు మానేసింది. మందర చేసిన దుర్బోధలా సీతమ్మ వేసిన విషపు బిందువు క్షణక్షణానికి పెరిగి పెద్దదై ఆమెలో నో మహా వృక్షమై పోయింది. తనని మోసం చేసి ఇంకొకర్ని రహస్యంగా పెళ్ళి చేసుకుని ఈ అబ్బాయిని కన్నారు—అన్న దృఢ నిశ్చయం చేసుకుంది

• • •

గతాన్ని తలచుకొన్న రాజశేఖరం ఒక్కసారి దీర్ఘంగా శ్వాస విడిచాడు. "వేకువ ఝామయినది కాబోలు కోళ్ళు కూస్తున్నాయి" అనుకొని టైం చూశాడు. సరిగ్గా మూడు గంట లైంది. తెరలు తెరలుగ వచ్చిన గత స్మృతుల్ని తలచుకొంటూ నిద్రలోకి జారి పోయాడు.

తెల్లవారింది. ఎప్పుడూ ఆరు గంటలకే నిద్ర లేచిన మనిషి ఎనిమిది గంటలైనా లేవక పోవటంతో లక్ష్మి ఆందోళన చెందింది. గది తలుపులు తీసే యుండుట చేత లోనికి ప్రవేశించి క్షణకాలం తట పటాయించి భర్తపై చేయివేసి తట్టి లేపింది.

ఆ పిలుపుకి లేచి కళ్ళు తెరచి చూడగానే ఎదురుగా ఆందోళనగా నున్న లక్ష్మి కనిపించింది.

"లక్ష్మీ! ... నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి ఇలా రా కూర్చో!" అని ప్రక్కన కూర్చో పెట్టాడు.

మౌనంగా, కోపంగా ఒకపక్కకి ఒదిగి కూర్చుంది.

"భాస్కర్ ఎవరనుకున్నావు?"

". . . . . ."

"నేను, నీకు తెలియకుండా వేరొకర్ని పెళ్ళి చేసుకున్నానని, ఆమెకి కలిగిన కొడుకే ఈ భాస్కరం అని నీ అభిప్రాయం కదూ!"




# ఏడ్పు నుండి ఉల్లాసానికి

పెరిగే పాపలకు అజీర్ణం వేయడమనేది సహజం. మీ పాపను అజీర్ణం నుండి ఉపశమనాన్ని కలిగించి ఉల్లాసంగా ఉంచేందుకు బయో-సాల్ ను నమ్మండి. ఇంకేమాత్రం ఏడ్పులుండవు. బయో-సాల్ కు కృతజ్ఞతలు చెప్పండి.

# బయో-సాల్®

గ్రైప్ - మిక్చర్

మీ పాపలను సంతోషంగా మరియు ఉల్లాసంగా నుంచుతుంది.

జె. & జె. డిషేన్
లేబొరేటరీస్ (ప్రై.) లిమిటెడ్
హైదరాబాద్, ఇండియా



చిత్రం—డి. లక్ష్మీనారాయణ

“. . . . . .”

“పద ... నీ అనుమానాన్ని నివృత్తి చేస్తాను” అని లేచి తొందరగా రెడీ అయి వచ్చాడు.

* * *

లక్ష్మితో సహా కార్లో బయలుదేరి ఒక బంగళా ముందు ఆగాడు రాజశేఖరం. అత్యంతాధునికంగా ఉన్న ఆ బంగళాలోకి దారి తీశాడు. “డాక్టర్ మేరీ గారు లేరా?” అని రాజశేఖరం ప్రశ్నిస్తుండగా, అప్పుడే లోపలి నుండి బయటికి వస్తున్న మేరీ “గుడ్ మార్నింగ్ మిస్టర్ అండ్ మిసెస్ రాజశేఖరం!” ప్రతి నమస్కారా లయ్యాక ప్రక్క నున్న లక్ష్మిని చూసి “ఈమే నా భార్య లక్ష్మి” “ఓ! ... ఈమె కేనా మీ మీద అనుమాన మొచ్చింది? అంటూ రాజశేఖరం మాటల్ని మధ్యలోనే త్రుంచి ప్రశ్నించింది. ఆమె మాట్లాడుతుంటే కొంచెం యాస ధ్వనించింది. ఆమె వేసిన ప్రశ్నకి లక్ష్మి సిగ్గుపడ్డది. అతిథి మర్యాదలన్నీ అయ్యాక మేరీ చెప్పటం మొదలు పెట్టింది.

“మీ వారు ఇంగ్లండ్‌లో కొన్నాళ్ళు జీవ రసాయన, వైద్య శాస్త్రాల మీద పరిశోధనలు జరిపారు. ఆ సంగతి మీకూ తెలుసు. అప్పుడు ఇతర శాస్త్రజ్ఞులతో సహా మీ వారి యొక్క వీర్యాన్ని కూడా తీసి ‘డీప్ ఫ్రిజ్’లో ఉంచారు. ఎల్. రాజశేఖరం అంటే ప్రస్తుతం మీకు సమస్యగా ఉన్న భాస్కరం తండ్రి కూడా ఉద్యోగ రీత్యా ఇంగ్లాండులో ఉండేవారు. అక్కడ ‘ఎలిజిబెత్’ అనే యువతిని ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. వారికి ఎన్నాళ్ళయిు పిల్లలు కలుగలేదు. వైద్య శాస్త్రం రోజురోజుకీ పెచ్చుమీరుతున్న ఈ రోజుల్లో తన భార్యని ఎలాగైనా సంతానవతిని చేయాలని దృఢ సంకల్పంతో ‘కృత్రిమ గర్భ ధారణ’ గురించి చెప్పగా భర్త కోర్కెపై ఆమె కూడా అంగీక రించింది. అప్పుడు ఎ. ఐ. డి. పద్ధతి ద్వారా ఆమెకి గర్భం వచ్చేలా చేశారు. ఇందులో గమ్మత్తేమిటంటే ఆ పద్ధతిలో వారు ఎన్నుకొన్నది మీ వారియొక్క స్పెరంని. అందువలన అతనిలో మీ వారి పోలిక లున్నాయి.”

“ఇక నే చెప్తాను డాక్టర్ మేరీ గారూ!. . . అసలు ఎ. ఐ. డి. అంటే ‘దానం చేయబడిన వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయుట’ అని అర్థం. అసలుకే సంతానం కలగని స్త్రీలకు సంతానం కలగజేయుటం. ఇది మన దేశంలో కొత్తగానూ, ఎబ్బెట్టుగాను ఉంటుంది. ఇప్పటికి పాలిచ్చే పశువుల విషయంలో మాత్రం మనకు తెలుసు. సేకరించిన వీర్యాన్ని స్త్రీ గర్భాశయంలోకి ఎ. ఐ. డి. పద్ధతి ద్వారా పంపిస్తే గర్భం వస్తుంది దీనికి అప్పటి ప్రభుత్వంకూడా అంతరాయం కలుగజేసింది. ఆ విధంగా సంతానవతి అయిన స్త్రీకి ప్రత్యక్షంగా పరపురుషునితో శారీరకమైన సంబంధం లేదు కనక ఆమెకు పుట్టిన పిల్లలు న్యాయ సమ్మతమైన సంతానమని, ఎ. ఐ. డి. పద్ధతి చట్టం సమ్మతమైన దనీ 1958లో స్కాట్లండ్ కోర్టు తీర్పు ఇచ్చింది. దీని మన దేశంలో ఎవరూ ఆమోదించరనీ, ఈ రహస్యాన్నింతవరకూ తెలియజేయలేదట. కాని. . . ఇప్పటి నీ అనుమాన నివృత్తి కొరకై భాస్కరం తండ్రి నిన్నీ విషయాన్ని తెలియజేశాడు. భాస్కరంకి ‘మీ నానగారి పేరేటి?’ అని నేనడిగినప్పుడు ‘రాజశేఖరం’ అని చెప్పాడు. అతని పేరు ‘ఎల్’. రాజశేఖరం, నా పేరు ఎమ్. రాజశేఖరం. భాస్కర్ వాళ్ళ ఇంటిపేరు చెప్పక పోవటం వల్ల నీ అనుమానం మరింతగా దృఢ పడింది. ప్రభాకరం వచ్చి ఇరవై రెండేళ్ళప్పుడు జరిగిన ఈ సంఘటనల్ని నాకు గుర్తుకు తెచ్చాడు. కాని. . ., అది ఎంత వరకు నిజమో, కాదోనని భాస్కర్ తండ్రిని కలుసుకుని విషయం తెలుసుకున్నాను. వాళ్ళ ఫెమిలీ డాక్టరైన మేరీ సలహా, ధైర్యంతోనే నేనా పని చేశానని, మిమ్మల్ని కూడా కలుసుకోమనీ అతను చెప్పాడు. ఇదీ. . అసలు సంగతి”—అంటూ చెప్పటం ముగించాడు రాజశేఖరం.

“అతను చెప్పేది ముమ్మాటికీ నిజం లక్ష్మిగారూ! అందులో ఏ మాత్రం అబద్ధం లేదు” అంటూ భాస్కర్ తండ్రి ప్రవేశించాడు. ప్రక్కన భాస్కర్ కూడా ఉన్నాడు. “తన జన్మలో ఇంత రహస్యం ఉందా?” అంటూ భాస్కర్ ఆశ్చర్య పోయాడు. తన అనుమానానికి లక్ష్మి సిగ్గుపడింది.

“బాబు! భాస్కర్!. . .తెలిసో తెలియకో నీ మీద కోపగించుకున్నాను. ఆ కోపం మీ నాన్నగారి మీద కూడా చూపించాను. నా తప్పుకి శిక్షగా భాస్కరం పూర్తిగామునింట్లో. . ., మన కొడుకుగా ఉండాలి. ఈ నా కోర్కెను అంతా మన్నిస్తారని అనుకుంటున్నాను.”

“అంటే! కొత్త కొడుకుగానన్న మాట!. . . ఒక చలోక్తి విసిరాడు రాజశేఖరం భార్య మీద.

అంతా ఆ మాట విని ఎంతో సంతోషించారు. “అందుకే. . ., భార్యా భర్తల మధ్య ఎటువంటి రహస్యాలుండ కూడదు. ఒక్క రహస్యం ఎంతటి విషమ పరిస్థితికి దారి తీసిందో చూశారా?” అని మేరీ అంది.

“ఇకనైనా నన్ను అనుమానించడం మానేస్తారా లక్ష్మీదేవిగారూ!” కొంటెగా ప్రశ్నించిన ఎమ్. రాజశేఖరాన్ని చూసి అంతా గొల్లున నవ్వారు. లక్ష్మి సిగ్గు పడింది. అందరిలోనూ సంతోషం వెల్లి విరిసింది.

*

దీర్ఘ వ్యాధులకు ఉత్తమసిద్ధవైద్యం!



నరముల బలహీనత
ధాతుపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్ట్ ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి

డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్‌ సెంటర్ వద్ద, తెనాలి.
బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు—17

చదవండి! చదివించండి!!
బాలభారతి
ఎక్కువ పేజీలు, అనుబంధ నవల కలిగిన పిల్లల మాస పత్రిక వెల రూ 1·25
సంపాదకుడు: వి. వి. నరసింహారావు
సహకార సంపాదకుడు: శశిభూషణ్
ఏజన్సీ వివరాలకు:
బాలభారతి
పో. బా. నెం 2645, మద్రాసు-600 024.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఉచితం ఉచితం !!
తెల్లమచ్చలు
అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాతి మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయుండి. వివరాలకు:
BHARAT AYURVEDASHRAM,
P.O. Katri Sarai (Gaya)